అదానీపై పీఛే ముడ్

మొదటిపేజీ తరువాయి...

చెప్పారు. అయితే వాస్తవం మరొకటన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

పార్లమెంట్‌లో నిలదీస్తారనే భయం

రాహుల్‌గాంధీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న అదానీతో కాంగ్రెస్ సీఎం రేవంత్ స్నేహం చేయడం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. గురువారం ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఇదే విషయంపై ఒక జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక రాహుల్‌గాంధీ ఇబ్బందిపడ్డారు. దీంతో అదేరోజు రేవంత్‌రెడ్డిపై రాహుల్‌గాంధీ సీరియస్ అయినట్టు పార్టీలో ప్రచారం జరుగుతున్నది. అదానీ పెట్టుబడులను ఆహ్వానించడమేకాకుండా రూ.100 కోట్ల విరాళం తీసుకోవడంపై రాహుల్‌గాంధీ సీఎంను వివరణ కోరినట్టు సమాచారం. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ఇదే అంశాన్ని సభలో ప్రస్తావిస్తే ఇరుకున పడతామని కాంగ్రెస్ పెద్దలు భయపడ్డారని చెప్తున్నారు. అందుకే, ఈ అంశంపై వెంటనే నిర్ణయం తీసుకొని ప్రజలకు వివరణ ఇవ్వాలని అల్టిమేటం జారీచేసినట్టు తెలిసింది. సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఢిల్లీ పర్యటనకు బయలుదేరే ముందే వివరణ ఇవ్వాలని స్పష్టంచేసినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకే హడావుడిగా ప్రెస్‌మీట్ పెట్టి వివరాలు వెల్లడించారని అంటున్నారు.

రాజకీయాలతో సంబంధం లేదు.. కానీ మంత్రులను కలుస్తా

తాను సోమవారం ఢిల్లీకి వెళ్లి మంగళవారం తిరిగి వస్తానని సీఎం చెప్పారు. ఈసారి పర్యటనకు రాజకీయాలతో సంబంధం లేదని, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె పెండ్లికి హాజరయ్యేందుకు వెళ్తున్నానని చెప్పారు. మంగళవారం ఉదయం కాంగ్రెస్ ఎంపీలతో సమావేశం అవుతానని, పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చిస్తానని తెలిపారు. ఆ తర్వాత అందుబాటులో ఉన్న కేంద్ర మంత్రులతో భేటీ అవుతాననడం విశేషం. ఇక.. రేవంత్‌రెడ్డి ఢిల్లీ పెద్దలను కలిసి అదానీ అంశంపై వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించినట్టు సమాచారం. అయితే అపాయింట్‌మెంట్ దొరకలేదని ప్రచారం జరుగుతున్నది.

అర్రాస్ పాటలా లెక్కిస్తున్నారు

సీఎం రేవంత్ సోమవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. 11 నెలల్లో ఢిల్లీకి వెళ్లడం ఇది 28వ సారి. కొందరు తాను ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారీ అర్రాస్ పాటలా లెక్కిస్తున్నారంటూ సీఎం మండిపడ్డారు. రేవంత్ ఇప్పటివరకు 27 సార్లు ఢిల్లీకి వెళ్లి, కేంద్ర పెద్దలను కలిసి ఏ ప్రాజెక్టులు సాధించారో, ఎంత మేర అదనపు నిధులు వచ్చాయో చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తున్నది.

కొడంగల్‌లో అదానీ సిమెంట్ ప్లాంటు

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బదనాం చేయబోయి సీఎం రేవంత్ స్వయంగా తన రహస్యాలను బయటపెట్టుకున్నారు. తెలంగాణలో అదానీ ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారో, ఎక్కడ పెట్టబోతున్నారో, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా సహకరించిందో స్వయంగా వివరించారు. ఇందులో 2సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. నల్లగొండ జిల్లా రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతున్నది. 6మిలియన్ టన్నుల సామర్థ్యంతో ప్లాంట్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వమే అనుమతి ఇచ్చినట్టు చెప్పారు. రెండో ప్లాంట్‌ను కొడంగల్‌లో ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. ఇప్పటికే ఫార్మాక్లస్టర్ పేరుతో పొలాలను గుంజుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే.. రైతులు అడ్డుకోవడం, అధికారులపై దాడి, అనంతరం పోలీసుల దాష్టీకం వంటివి సంచలనం సృష్టించా యి. లగచర్ల ఘటన జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి చోట 9మిలియన్ టన్నుల సిమెంట్ ప్లాంటు ఏర్పాటు చేసేందుకు అదానీ సంస్థ ప్రతిపాదనలు అందించింది.

ఫ్రస్ట్రేషన్‌లో సీఎం

సీఎం ఇప్పటివరకు 27సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ పర్యటనకు ముందు ప్రెస్‌మీట్ నిర్వహించలేదు. కానీ, సోమవారం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రేవంత్ ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నట్టు కనిపించింది. పలుమార్లు మాటలు తడబడటం, మోతాదుకు మించి తిట్లను వాడటం ఇందుకు ఉదాహరణలని మీడియా వర్గాల్లో చర్చించుకుంటున్నారు. తాను ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా మంత్రి వర్గ విస్తరణ అంటూ రాసేస్తున్నారని, శాఖల కేటాయింపులు కూడా మీరే చేస్తున్నారంటూ మీడియా ప్రతినిధులపై సీఎం రుసరుసలాడారు.

ఆరోపణలు చేయబోయి అభాసుపాలు

అదానీతో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ స్నేహం చేశారని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే అదానీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టారంటూ సీఎం రేవంత్ ఆరోపించారు. తెలంగాణలో అదానీ పెట్టుబడుల జాబితా విడుదల చేశారు. కేసీఆర్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయబోయి సీఎం అబాసుపాలయ్యారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీఎం చెప్పిన అంశాల్లో 3 నేషనల్ హైవేలు ఉన్నాయి. అయితే నేషనల్ హైవేల టెండర్లు, నిర్వహణ, పర్యవేక్షణ మొత్తం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా చూసుకుంటుంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం ఉండదన్న విషయం సీఎంకు తెలియకపోతే ఎలా? అని నిపుణులు విమర్శిస్తున్నారు. 2014లో అదానీ పవర్ ప్రాజెక్టులు పెట్టుకునేందుకు కేసీఆర్ అనుమతించినట్టుగా ఒక వార్త క్లిప్పింగ్‌ను సీఎం ప్రదర్శించారు. అయితే, అదానీ పెట్టుబడులను తిరస్కరిస్తున్నట్టు 2017లో నాటి సీఎం కేసీఆర్ ప్రకటించారని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నారు. ఈ విషయాన్ని రేవంత్ ఎందుకు కప్పిపుచ్చారని ప్రశ్నిస్తున్నారు. అదానీకి చెందిన 750 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్ ప్రాజెక్టుపై బీఆర్ఎస్‌ను విమర్శించారు. ఇది తెలంగాణ ప్రాజెక్టు కాదని, గుజరాత్ నుంచి తెలంగాణ మీదుగా ఏపీకి వెళ్లే లైన్ అని చెబుతున్నారు.

ఒప్పందాలన్నీ రద్దు చేయాలి

మొదటిపేజీ తరువాయి...

పాటించింది. అవినీతిపరుడంటూ రాహుల్‌గాంధీ విమర్శించిన వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్‌కార్పెట్ పరిచిందని ధ్వజమెత్తారు. ఢిల్లీలో రాహుల్‌గాంధీ వ్యతిరేకిస్తున్న అదానీతోనే రేవంత్‌రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నారని, అదానీ అవినీతి బయటికిరాగానే సీఎం రేవంత్‌రెడ్డి మాట మార్చారని దుయ్యబట్టారు.

దివ్యాంగుల ప్రత్యేక కమిషనర్‌ను ఎందుకు నియమించలేదు

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 25, (నమస్తే తెలంగాణ): దివ్యాంగుల చట్టం కింద ప్రత్యేక కమిషనర్ నియమాకం చేపట్టకపోవడంపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. దివ్యాంగుల హక్కుల చట్టం సెక్షన్ 70(1) కింద ప్రత్యేక కమిషనర్ ఏర్పాటు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ ఆలిండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్, మరో సంస్థ వేసిన పిటిషన్లను జస్టిస్ సూరేపల్లి నంద సోమవారం విచారించారు. న్యాయవాది సాహితి శ్రీకావ్య వాదనలు వినిపిస్తూ ప్రత్యేక కమిషనర్‌ను నియమించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. స్పందించిన హైకోర్టు వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

విరాళం తిరస్కరణ వెనుక అనేక సందేహాలు

- రేవంత్ ద్వంద్వ ప్రమాణాలు
- దాసోజు శ్రవణ్ ధ్వజం

దాసోజు శ్రవణ్

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి రూ.100 కోట్ల అదానీ విరాళాన్ని తిరస్కరించడం వెనుక అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ చెప్పారు. రూ.1200 కోట్లకుపైగా ఒప్పందాలను అనుమతించిన రేవంత్‌రెడ్డి, విరాళాన్ని వెనక్కి ఇచ్చేయడంలోని అంతర్యమేంటని సోమవారం ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. క్రోనీ క్యాపిటలిజానికి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ గళమెత్తుతుంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం వారికి వంతపాడుతున్నారని ఆరోపించారు. 'ఆయన రాహుల్ నాయకత్వంలో పనిచేస్తున్నారా? లేదంటే అదానీ ప్రయోజనాలను కాపాడుతున్నారా?' అని శ్రవణ్ నిలదీశారు. రేవంత్‌రెడ్డి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ రాహుల్, కాంగ్రెస్ నిబద్ధతను ప్రశ్నార్థకం చేస్తున్నారని మండిపడ్డారు. చిన్న దేశమైనా కెన్యా అదానీ కంపెనీలతో ఒప్పందాలను రద్దుచేసుకున్నప్పుడు, రేవంత్ ఎందుకు చేయలేరని సూటిగా ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే అదానీ ఇచ్చిన విరాళాన్ని తిరస్కరించారని మండిపడ్డారు.

దీక్షా దివస్‌కు బీఆర్ఎస్ కార్యాచరణ

నేడు అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలు

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): దీక్షా దివస్ ఆర్తి, స్ఫూర్తిని రగిలించేందుకు బీఆర్ఎస్ సన్నద్ధమవుతున్నది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన, తద్వారా రాష్ట్ర సాధనకు దారితీసిన రోజుగా తెలంగాణ చరిత్రలో 29 నవంబర్ 2009కి ప్రత్యేక స్థానం ఉన్నది. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో.., తెలంగాణ జైత్రయాత్రో.. కేసీఆర్ శవయాత్రో' అంటూ తెలంగాణ కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. కరీంనగర్ నుంచి సిద్దిపేట ఆమరణ దీక్షాస్థలికి బయలుదేరిన కేసీఆర్‌ను అల్గనూరు క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు అరెస్టు చేసి అత్యంత నాటకీయ, ఉత్కంఠ పరిణామాల మధ్య ఖమ్మం జైలుకు తరలించడంతో ఖమ్మం సబ్‌జైలు నుంచే కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వరకు 11 రోజులపాటు తెలంగాణ సమాజం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తప్ప తమకు మరో ప్రయత్యామ్నాయం అక్కరలేదని తెగేసి చెప్పిన నేపథ్యంలో నాటి కేంద్ర హోం మంత్రి చిదంబరం 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తాం' అని ప్రకటించారు. కేసీఆర్ ఆమరణ దీక్ష తెలంగాణ సమాజాన్ని ఏకోన్ముఖం చేయడం వల్లే రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ 2010 నవంబర్ 29వ నుంచి ఆ తేదీని దీక్షా దివస్‌గా పాటిస్తున్నది. ఈ ఏడాది కూడా దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించేందుకు గులాబీ శ్రేణులు సిద్ధం అవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పార్టీ సన్నాహక సమావేశాలు నిర్వహించి కార్యాచరణపై సమీక్షించేందుకు పార్టీకి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ జడ్పీ చైర్మన్లు సహా పార్టీ సీనియర్ నేతలను జిల్లాకో ఇన్‌చార్జీని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియమించారు. ఈ నేపథ్యంలో మంగళవారం దీక్షా దివస్ జిల్లా ఇన్‌చార్జీలు అన్ని జిల్లాల్లో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించనున్నారు. 2009లో నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వరకు 11 రోజుల పాటు జిల్లాలో చోటు చేసుకున్న పరిణామాలు ఏమిటీ? పోరాట రూపాలు, పోరాటయోధులు సహా ఇతరేతర ముఖ్య ఘట్టాలను నెమరువేసుకుంటూ 14 ఏండ్ల క్రితం తెలంగాణ స్థితిగతులు, పోరాట నేపథ్యాన్ని ఈతరానికి పరిచయం చేయడానికి దీక్షా దివస్‌ను ఎలా వేదికగా మలుచుకోవాలనే అంశాలపై సమాలోచనలు చేయనున్నారు.

అమ్మకం ప్రకటన - సహిత - ఇ-వేలం

భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల శాఖ

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్ వద్ద

1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001. ఫోన్ నెం. 040-24756467

RP No.468 of 2020 తేది: 05-11-2024

రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993తో చదువబడే ఆదాయ పన్ను చట్టం, 1961కు రెండవ షెడ్యూల్‌లోని రూల్స్ 38, 52(2) క్రింద అమ్మకం ప్రకటన

(CH1) **కెనారా బ్యాంక్** (ఇ-సిండికేట్ బ్యాంక్), నర్సోడ బ్రాంచ్, ఆర్.ఆర్.జిల్లా ...**సర్టిఫికెట్ హోల్డర్**

(CD1) **పి. లచ్చి రెడ్డి**, R/o. ప్లాట్ నం. 102, 6వ బ్లాక్, న్యూ మల్‌హార్ సహారా ఎస్టేట్, మన్సూరాబాద్, ఎల్.బి.నగర్, హైదరాబాద్-500068.

(CD2) **పి. లచ్చి రెడ్డి**, ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టబద్ధమైన అటార్నీ, శ్రీ టి. విజయ భాస్కర్ రెడ్డి, R/o. ఇంటి నం. 7-152, సరస్వతి నగర్, తడకమల్ బైపాస్ రోడ్డు, మిర్యాలగూడ, నల్గొండ.

(CD3) **కె. సీతా రామ చంద్రరావు**, ప్లాట్ నం.56 మరియు 57, లోటస్ ప్లాజా, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-77. ...**సర్టిఫికెట్ డెటార్స్**

రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993లోని సెక్షన్ 19(22) క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-II, హైదరాబాద్ వారిచే RP నం. 468/2020 తేది: **27-08-2020** కలిగిన రికవరీ సర్టిఫికెట్ జారీ చేయబడింది.

సర్టిఫికెట్ డెటార్స్ నుండి ఆదాయ పన్ను చట్టం, 1961కు రెండవ మరియు మూడవ షెడ్యూల్స్ మరియు పైన తెలిపిన రికవరీ సర్టిఫికెట్‌లో నిర్దేశించిన **రూ. 17,22,783.29 పై.** (పదిహేడు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల ఎనభై మూడు రూపాయల ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు వడ్డీ, వ్యయాలు మొదలగు వాటిని రాబట్టుకొనుట కొరకు RP నం. 2488/2017లో రికవరీ ప్రొసీడింగ్స్‌ను దిగువ సంతకందారు ప్రారంభించారు. రికవరీ సర్టిఫికెట్‌కు అనుగుణంగా దీనితో జతపరచబడిన షెడ్యూలులో తెలిపిన తనఖా పెట్టిన/ జప్తుచేయబడిన ఆస్తి అమ్మకానికి దిగువ సంతకందారు ఉత్తర్వు జారీ చేసారు మరియు శ్రీ లచ్చిరెడ్డి & ఇతరుల నుండి (ఇంతకుముందు రాబట్టుకున్న ఏవేని మొత్తాలు తగ్గించుకుని) గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, DRT వారిచే జారీ చేయబడిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం **26-12-2024** నాటికి (అమ్మకం కొరకు నిర్ణయించిన తేది) మొత్తం **రూ. 17,22,783.29 పై.** (పదిహేడు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల ఎనభై మూడు రూపాయల ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే) [డిక్రీ అమౌంట్] ప్లస్ వడ్డీ మరియు వ్యయం బకాయి చెల్లించాల్సి ఉంది.

ఏదైనా వాయిదా ఉత్తర్వు లేకపోతే సదరు ఆస్తి **26-12-20204**న ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుందని మరియు సర్వీస్ ప్రొవైడర్ **"M/s PSB అలియన్స్ (Ebkray), & సంప్రదించుము 8291220220, మెయిల్ ఐడి: support.ebkray@psballiance.com ద్వారా వెబ్‌సైట్ http://ebkray.in** ద్వారా **"ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా బిడ్డింగ్ జరుగుతుంది** అని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి: బి.ఎస్. సాగర్ రెడ్డి (సీనియర్ మేనేజర్), కెనారా బ్యాంక్, నర్సోడ గ్రామం, శంషాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501218, మొబైల్ నం. 8297392949, మెయిల్ ఐడి:cb13079@canarabank.com. ఏదేని విచారణ, షెడ్యూలు ఆస్తి యొక్క తనిఖీ కొరకు, టైటిల్ డీడ్స్ కాపీల పరిశీలన కొరకు మరియు తాజా తాకట్టు రుణభారాల సర్టిఫికెట్‌ని పరిశీలించి మరియు వేలం అమ్మకం కొరకు ఉంచబడిన ఆస్తి యొక్క టైటిల్‌కు సంబంధించి తమ సొంత విచారణలు జరుపుకుని సంతృప్తి చెందగలరు.

నియమాలు మరియు నిబంధనలు

1. స్థిరాస్తి అమ్మకం షెడ్యూలులో తెలిపిన విధంగా ఉంటుంది.
2. రిజర్వు ధర **రూ. 15,26,000/-** దానికంటే తక్కువకు ఆస్తి విక్రయించబడదు.
3. ఆస్తులు **26-12-2024న ఉ. 11.00 గంటల నుండి ఉ.11.30 గంటల వరకు** వేలం చేయబడతాయి.
4. ఈ అమ్మకం నిర్వహించుటకు సంబంధించి ఏదైనా డ్యూటీ కలిగిన అధికారి లేదా ఇతర వ్యక్తి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బిడ్ వేయరాదు. విక్రయించబడే ఆస్తిలో ఏదైనా ప్రయోజనాన్ని పొందరాదు లేదా పొందుటకు ప్రయత్నించరాదు. ఆదాయ పన్ను చట్టం 1961కి రెండవ షెడ్యూల్‌లో నిర్దిష్టపరచిన నిబంధనలు మరియు ఆదాయ పన్ను సర్టిఫికెట్ ప్రొసీడింగ్స్ రూల్స్ 1962, వాటి క్రింద ఏర్పరచిన నియమాలకు లోబడి అమ్మకం ఉంటుంది.
5. ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్ నందు పాల్గొనుటకు తమ బిడ్లను దాఖలు చేయు ముందుగా వేలం అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనలు, విధానం మరియు దరఖాస్తు ఫారం వగైరా కొరకు వెబ్‌సైట్: http://ebkray.in చూడాల్సిందిగా బిడ్డర్లను కోరడమైనది.
6. జతచేసిన షెడ్యూలులో తెలిపిన వివరాలు దిగువ సంతకందారు ఉత్తమ సమాచారం మేరకు తెలుపబడినవి. అయితే ఈ ప్రకటనలోని ఏదేని తప్పు, మిస్ స్టేట్‌మెంట్ లేదా వదిలివేసిన వాటికి దిగువ సంతకందారు బాధ్యత వహించరు.
7. అత్యధిక బిడ్డరు, అతను బిడ్ చేయుటకు న్యాయబద్ధంగా అర్హుడైనపుడు మరియు అతనే బిడ్ చేయబడిన మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా చేసినపుడు మాత్రమే ఆస్తి యొక్క కొనుగోలుదారుగా ప్రకటించబడతాడు. ఆపరు చేసిన ధర, ఆ విధంగా చేయుటకు సూచించదగినిదిగా స్పష్టంగా తగినంతగాలేదని అనిపిస్తే దిగువ సంతకందారు అత్యధిక బిడ్ అంగీకారాన్ని తిరస్కరించవచ్చు.
8. **రిజర్వు ధరలో 10% బయానాను అకౌంట్ నెం. 209272434, అకౌంట్ పేరు: కెనారా బ్యాంక్ లిమిటెడ్, మరియు IFSC కోడ్: CNRB0013079కు జమ అయ్యేలా RTGS/NEFT/ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా లేదా "రిజిస్ట్రార్ DRT-2, హైదరాబాద్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డరు ద్వారా 23-12-2024లోగా బిడ్డరు డిపాజిట్ చేయాలి.**
9. గెలుపొందిన బిడ్డరు పై పేరా8లో తెలిపిన వివరాల ప్రకారం సదరు ఖాతాలో పాటకొట్టివేసిన మరుసటి రోజులోగా అనగా మ. 3.00 గం.లోగా 10% బయానా సర్దుబాటు చేసిన తరువాత కొనుగోలు ప్రతిఫలంలో 25% చెల్లించాలి. మరుసటి రోజు సెలవు రోజు లేదా ఆదివారం అయితే అపుడు మరుసటి పని రోజున చెల్లించాలి. కొనుగోలు ప్రతిఫలంలో మిగిలిన 75% వేలం తేది నుండి 15 రోజులలోగా చెల్లించాలి.
10. పై దానితోపాటు, కొనుగోలుదారు, రిజిస్ట్రార్, DRT-2 హైదరాబాద్ వారికి రూ. 1000/- వరకు 2% వంతున మరియు రూ. 1000/-కు మించిన మొత్తంపై 1% వంతున పొండేజ్ ఫీజును "రిజిస్ట్రార్, DRT-2, హైదరాబాద్"పేరున DD ద్వారా డిపాజిట్ చేయాలి.
11. నిర్ణీత కాలంలోగా చెల్లింపు చేయుటలో విఫలమైతే అమ్మకం ఖర్చులు రాబట్టుకొన్న తరువాత దిగువ సంతకందారు తగినదని భావిస్తే డిపాజిట్‌ను ప్రభుత్వానికి జప్తు చేయవచ్చు మరియు విఫలమయిన కొనుగోలుదారు ఆస్తికి లేదా తరువాత విక్రయించబడే మొత్తంలో ఏదేని భాగానికి అన్ని క్లెయిమ్‌లు కోల్పోతారు. కొత్త అమ్మకం ప్రకటన జారీచేసిన తరువాత ఆస్తి తిరిగి విక్రయించబడుతుంది.
12. ఆస్తి కొరకు బిడ్డింగ్ చేసే కొనుగోలుదారు అమలులో ఉన్న వర్తించు చట్టాలను పాటిస్తున్నట్లు రూఢీ చేసుకోవాలి. ఆస్తి ఎక్కడ ఎలా ఉన్నది అలా మరియు అక్కడ ఏమున్నదో అది స్థితిలో విక్రయించబడును. బిడ్డర్లు ఆస్తికి సంబంధించి యాజమాన్యత, తాకట్టు రుణభారాలు, చార్జ్‌లు లేదా పన్నులు వంటి చట్టబద్ధ బకాయిలకు సంబంధించి తమ స్వంత విచారణలు చేసుకోవాలి. బిడ్డ దాఖలు చేసేముందు బిడ్డర్లు తగు జాగ్రత్త వహించినట్లు భావించబడుతుంది.
13. ఆస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా అక్కడ ఏమున్నదో అది ప్రాతిపదికన"** విక్రయించబడును.
14. సహేతుకతంగా లేదని కనుగొంటే ఏదైనా లేదా అన్ని బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా ఏకారణం తెలుపకుండా ఏ సమయంలోనైనా వేలాన్ని వాయిదా వేయుటకు హక్కు దిగువ సంతకందారుకు కలదు.

అమ్మబడుచున్న స్థిరాస్తుల వివరణ

ప్రతివాది నెంబర్ 1కి చెందిన ఆస్తులు (రిజిస్టర్ సేల్ డీడ్ నం. 4129/2008 ప్రకారం)

రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ గ్రామం మరియు మండలం పరిధిలో సర్వే నం. 146లో ప్లాట్ నం. బి మరియు సి పై 999 చదరపు గజాలలో 23 చదరపు గజాలు భూమి అవిభాజ్య వాటాతోసహా 617.3 చదరపు అడుగుల బిల్టప్ ఏరియా 1వ అంతస్తులో ఫ్లాట్ నం. 104 యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నం. 106, **దక్షిణం:** లిఫ్ట్, **తూర్పు:** ఖాళీ, **పడమర:** 4-0 అడుగుల కారిడార్.

ఇ-వేలం వివరాలు

వేలం తేది	బిడ్ల దాఖలుకు చివరి తేది	వేలం సమయం	రిజర్వు ధర	మొత్తం బయానాలో 10%	బిడ్ పెంపుదల మొత్తం
26-12-2024	23-12-2024	ఉ. 11.00 గం॥ నుండి ఉ. 11.30 గం॥ వరకు	రూ. 15,26,000/-	రూ. 1,52,000/-	రూ. 25,000/-

05 నవంబర్ 2024 ఈ ట్రిబ్యునల్ యొక్క సీలు వెయ్యబడి నా చేతి ద్వారా ఇవ్వబడినది.

సం/- (ప్రశాంత్ కన్‌క్రానియా)
రికవరీ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2
హైదరాబాద్-500001